సామాజిక, రాజకీయ, సినీ మాసపత్రిక
చరిత్ర
నిన్న జరిగిందే నేటి 'చరిత్ర'-నేడు జరిగేది రేపటి 'చరిత్ర'

TS-20-0147370
# మన మాట
TELANAGANA సంపుటి 7 సంచిక 218
ప్రతి పదం ప్రజల పక్షం

S tv SANDESH
ప్రతి మాట విలువైనది - ప్రతి దృశ్యం అరుదైనది

శనివారం | 28 ఫిబ్రవరి | 2026 | పేజీలు : 12
HYDERABAD | KARIMNAGAR | NIZAMABAD | NALGONDA | MAHABUBNAGAR | WARANGAL | KHAMMAM | AMARAVATHI | TIRUPATI | KURNOOL | ELURU | VISHAKAPATNAM | ANANTHAPURAM | KADAPA

# నిప్పుకు చెద పట్టదు

## నిజాయితీ అబద్ధం చెప్పదు


**నిప్పు ఎప్పుడూ నిప్పే. దానికి చెద పడుతుందా? పట్టాలని చూస్తే ఆ చెదే కాలిమాడి మసైపోతుంది**

**నిజాయితీకి అబద్ధం చెప్పడం రాదు. నిక్కచ్చిగా నిజాలు చెప్పడమే నిజాయితీ లక్షణం**





ఈ రెండూ కూడా ఎవరి గురించో అందరికీ అర్థమై ఉండాలి. తెలంగాణా ఉద్యమ వీరుడు మాజీ ముఖ్య మంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు తనయ కల్వకుంట్ల కవిత గురించే ఇదంతా. కొన్నేళ్ల క్రితం క్షుద్ర రాజకీయ కుట్రలో భాగంగా మన కవితను ఢిల్లీ లిక్కర్ స్కాంలో ఇరికించింది నాటి కేంద్ర దర్యాప్తు సంస్థ. ఎలాంటి ఆధారాలూ చూప కుండానే కవితను అక్ర మంగా అరెస్ట్ చేశా రు. దుర్మార్గంగా జైలుకు పంపారు. అప్పట్లోనే కవిత స్పష్టంగా చెప్పారు.' ఇది ముమ్మాటికీ రాజకీయ ప్రేరేపితమైన కుట్రే' అని ఆమె ఆరోపించారు. తాను ఏ తప్పూ చేయలేదని స్పష్టం చేశారు. న్యాయస్థానంపై తనకు అపారమైన నమ్మకం గౌరవం ఉన్నాయన్నారు. న్యాయం జరగడం ఆలస్యమైనా తాను నిర్దోషిగా బయటకు వస్తానన్నారు. ఇపుడు అదే జరిగింది. కవిత కడిగిన ముత్యమే అని న్యాయస్థానమే తీర్పు చెప్పింది. తన జాతి జనుల చిరకాల వాంఛ అయిన ప్రత్యేక రాష్ట్రాన్ని సాధించుకోడానికి పదవులు త్యాగం చేసి ప్రాణాలు పణంగా పెట్టి కొండంత కేంద్ర ప్రభుత్వాన్ని ఢీకొన్న యోధుడు కేసీయార్ కూతురామె. అవినీతి..అక్రమాలు అన్నవి ఆ రక్తంలోనే ఉండవు. ఆ విషయాన్ని ఇపుడు నిరూపించుకున్నారు కవిత.



కానీ ఏ తప్పూ చేయకపోయినా..అన్యాయంగా ఆమెను కొద్ది నెలల పాటు జైల్లో అక్రమంగా నిర్బంధించిన సిబిఐ ఇపుడు దీనికి ఏం సమాధానం చెబుతుంది? ఆమెను అరెస్ట్ చేసిన వెంటనే కవితపైనా..కేసీయార్ కుటుంబంపైనా నోటికొచ్చిన విమర్శలు చేసిన రాజకీయ ప్రత్యర్థులు ఇపుడు క్షమాపణ చెబుతారా? ఏ తప్పూ చేయకుండా శిక్ష వేసిన అధికారులకు ఏ శిక్ష విధించాలి?తెలంగాణా ఉద్యమంపై తనదైన ముద్ర వేశారు కవిత. తెలంగాణ జాగృతితో బతుకమ్మ పండగకు అంతర్జాతీయ ఖ్యాతి తెచ్చారు. తెలంగాణ సంస్కృతికి రాచమర్యాదలు దక్కేలా ఎన్నో నిర్ణయాలు తీసుకునేలా ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చారు. రాజకీయ ప్రస్థానంలో ఎంపీగా ఉంటూ పసుపు రైతుల జీవితకాలపు కోరిక అయిన పసుపు బోర్డు కోసం పార్లమెంటులో గళం విప్పారు. రాజకీయంగా ప్రజాసమస్యలపై అలుపెరగని పోరాటాలు చేస్తూ తనదైన ముద్ర వేసుకుంటూ ఒక్కో మెట్టు ఎదుగుతోన్న క్రమంలో కవితపై జరిగిన క్షుద్ర రాజకీయ కుట్రే లేని ఢిల్లీ లిక్కర్ కేసు. ఇదొక అక్రమ కేసు. ఇదొక రాజకీయ పన్నాగపు కేసు. అయితే తాటాకు చప్పుళ్లకు కుందేలే బెదరదు..అటువంటి సింహం బిడ్డ అదురుతుందా? బెదురుతుందా? ఆమె శత్రువులు పిచ్చికానీ ఒత్తిళ్లు..బెదిరింపులు నిజాయితీ పరులను ఏమీ చేయలేవు. నిప్పులాంటి ఆమె వ్యక్తిత్వాన్ని ఏ కుట్ర దెబ్బతీయలేదు. నిజం ఎప్పుడూ నిక్కచ్చిగా నిర్భయంగా నిష్పక్షపాతంగా నేదూసుకుపోతుంది. అదే దాని నైజం. అదే మన కవితక్క బలం. అదే ఆమె ఆయుధం..అదే ఆమెకు ఆభరణం కూడా.



అనిల్ కుమార్ కుంట....
సందేశ్ మీడియా...
93933 44405